# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 4 | సంచిక: 175 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం 2 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

**ప్రతి ఉద్యోగి పేదల ఆవేదనను అర్థం చేసుకోవాలి**

**సిటిజన్ ఫస్ట్ అనేది సివిల్ సర్వీస్ ఉద్యోగుల లక్ష్యం**

**ఢిల్లీలో యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ**

**స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ప్రభాత ఉదయం)**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.



**ఇచ్చిన హామీలు పక్కనపెట్టి**

# కొత్త వివాదాలు

**శివుడు, శ్రీరాముడిని వేరు చేసి వ్యాఖ్యలా?**

**దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదు**

**సీఎం రేవంత్? వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్**

**హైదరాబాద్, అక్టోబర్ 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరమేశ్వరుడు పేదల దేవుడని, శ్రీరాముడు ధనికుల దేవుడని సీఎం చేసిన వ్యాఖ్యలు మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలతో ఏకంగా దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగారని కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. శివుడు, రాముడి పేర్లతో చేసిన ఈ వ్యాఖ్యలు యావత్ హిందూ సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని, హిందువుల మధ్య అనవసర గొడవలు పెట్టే ప్రయత్నమని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టి, ఇలాంటి కొత్త వివాదాలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. ప్రజలను విభజించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచో ఉన్న అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఒక సవాల్ విసిరారు. "హిందూ దేవుళ్లపై మాట్లాడిన విధంగా ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా?" అని ఆయన ప్రశ్నించారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త

**రెండు డీఏలు మంజూరు**

**ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త**

**ఏడాదికి రెండున్నర వేలకోట్ల అదనపు భారం**

**ఒక డీఏ రాబోయే జీతాలతో కలిపి పంపిణీ**

**తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు**

**ఎల్?నినో పరిస్థితులపై భేటీలో సుదీర్ఘ చర్చ**

**కరవు పరిస్థితులపై చర్యలకు సమాలోచనలు**

**ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లపై పలు సూచనలు**

**ప్రాజెక్టులపై పునస్సమీక్షించాలని నిర్ణయం**

**10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టుల నిలిపివేత**

**డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్‌కు న్యూ పాలసీ**




**హైదరాబాద్, అక్టోబర్ 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగ సంఘాలు, జేఏసీ నాయకులతో ఇటీవల జరిపిన చర్చల అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు.. రాష్ట్రంలో ఉద్యోగులకు, పింఛనుదారులకు నిలిచిపోయిన పెండింగ్ కరువు భత్యాల్లో రెండు విడతల డీఏల విడుదలకు కేబినెట్ అధికారిక ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు , రిటైర్డ్ పెన్షనర్లకు వేతనాల పరంగా పెద్ద ఊరట లభించనుంది.కేబినెట్ నిర్ణయాల ప్రకారం.. ఉద్యోగులకు 3.64 శాతం , 2.74 శాతం చొప్పున మొత్తం రెండు డీఏలను మంజూరు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా ఒక డీఏను త్వరలోనే రాబోయే జీతాలతో కలిపి పంపిణీ చేయనుండగా, మరో డీఏను రాబోయే పండుగలు, తదుపరి షెడ్యూల్ ప్రకారం విడుదల చేయనున్నారు. అంతేకాకుండా, ఉద్యోగులు , పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ. 10,000 కోట్ల పాత జీపీఎఫ్, గ్రాట్యుటీ, మెడికల్ బిల్లుల బకాయిలను ప్రతి నెలా క్రమం తప్పకుండా విడుదల చేస్తూ రాబోయే కాలంలో పూర్తిగా చెల్లించేలా బడ్జెట్ కేటాయింపులపై స్పష్టమైన కార్యాచరణకు అంగీకారం తెలిపింది. డీఏల విడుదలతో పాటు పే రివిజన్ కమిషన్ నివేదిక అమలుపై కూడా కేబినెట్ భేటీలో విస్తృతంగా చర్చించారు. పీఆర్సీ కమిటీ అందించే తుది నివేదికను పరిశీలించి, వీలైనంత త్వరగా కొత్త వేతన సవరణపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల విన్నపాలను సానుకూలంగా పరిశీలించి ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం వెల్లడించింది. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల అంశాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనా సంస్కరణలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న కొత్త భూపరిపాలన వ్యవస్థ, నిషేధిత భూముల జాబితా సమీక్ష , రైతులకు సంబంధించిన పలు సంక్షేమ పథకాల అమలుపై సభలో చర్చ జరిగింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులకు సంబంధించి వివిధ నిధుల మంజూరుకు మంత్రివర్గం అమోదముద్ర వేసింది. గురువారం నాటి కేబినెట్ సమావేశం బహుళ ప్రాధాన్యత కలిగిన నిర్ణయాలతో ముగిసింది. దసరా, దీపావళి పండుగల వేళ విడుదలైన రెండు డీఏల నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ నిర్ణయానికి సంబంధించిన పూర్తి వివరాలు, చెల్లింపుల షెడ్యూల్ , అర్హతలతో కూడిన అధికారిక జీవోలు ఆర్థిక శాఖ ద్వారా త్వరలోనే వెలువడనున్నాయి. ఎల్ నినోను ఎదుర్కోవడంపై కేబినెట్ లో చర్చించారు. సబ్ కమిటీని

..మిగతా 2లో

# ఖైరతాబాద్ ఉపఎన్నిక... నోటిఫికేషన్ ఆపండి

## హైకోర్టుకు విజయారెడ్డి.. విచారణ వాయిదా

**హైదరాబాద్, అక్టోబర్ 2 (ప్రభాత ఉదయం)**

ఖైరతాబాద్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయకుండా భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. దివంగత మాజీ మంత్రి పి. జనార్దన్ రెడ్డి కుమార్తె విజయారెడ్డి ఈ మేరకు ఉన్నత న్యాయస్థానంలో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.విజయారెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, 2024 ఎన్నికల్లో దానం నాగేందర్ విజయాన్ని సవాల్ చేస్తూ తమ క్లయింట్ దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్ ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉందని గుర్తుచేశారు. ఆ ఎన్నికల





అఫిడవిట్‌లో దానం నాగేందర్ తప్పుడు సమాచారం ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఈ పాత పిటిషన్‌పై తుది తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయకుండా నిలిపివేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. వాదనలు విన్న హైకోర్టు, ఈ పిటిషన్‌పై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. కోర్టు తాజా నిర్ణయంతో ఖైరతాబాద్ ఉపఎన్నిక ప్రక్రియపై ప్రస్తుతానికి ఉత్కంఠ నెలకొంది.

# 92 లక్షల మందికి నోటీసులు

**తెలంగాణ ప్రధాన ఎన్నికల కమిషనర్**

**65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని వెల్లడి**

**ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చామన్న సుదర్శన్ రెడ్డి**

**సర్ ప్రక్రియను పొడిగించే ఉద్దేశం లేదని స్పష్టీకరణ**

**హైదరాబాద్, అక్టోబర్ 2 (ప్రభాత ఉదయం)**




తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. వారిలో 20 శాతం మంది సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 92 లక్షల మందిలో 65 లక్షల మంది నోటీసులపై స్పందించినట్లు చెప్పారు. నోటీసులు అందిన వారి ఇళ్ల వద్దకు బీఎల్ఓలు వెళ్లి సంబంధిత పత్రాలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. నోటీసులు అందిన కుటుంబ సభ్యులు అందరూ అందుబాటులో ఉండవల్సిన అవసరం లేదని, ఒక్కరు ఉండి, మిగిలిన అందరి కుటుంబ సభ్యుల వివరాలు ఇస్తే సరిపోతుందని అన్నారు. సర్ ప్రక్రియను మరోసారి పొడిగించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో దాండియా, బతుకమ్మ వేడుకలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 01(ప్రభాత ఉదయం)**





అల్ఫోర్స్” విద్యాసంస్థల అధినేత , వివిఎన్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వి. వనజా నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్,ఇ-టెక్నో స్కూల్ మైదానంలో బతుకమ్మ మరియు దాండియా వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మను పూజించినట్లయితే ప్రకృతిని కొలిచినట్లే అని వారు అభిప్రాయపడ్డారు.సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ ,దాండియా అని మరియు బతుకమ్మను రాష్ట్ర పండుగగా పరిగణించడం జరిగిందని ఈ పండుగ చాలా ఉత్సాహవంతమైనదని పల్లెల్లో ఈ పండుగకు నేటికీ తరగని వైభవం ఉన్నదని ప్రధానంగా వారు పాడే బతుకమ్మ పాటలు మరియు చేసే కోలాట విధానం, తెలంగాణ ప్రజల జీవన ప్రతిబింబం. రంగురంగుల స్థానిక పూలతో బతుకమ్మను అందంగా పేర్చుతారని, మహిళలు సాంప్రదాయ దుస్తులను ధరించి బతుకమ్మను ఆడుకుంటారని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆనందోత్సవాల నడుమ ఈ వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది., ఈ వేడుకల సందర్భంగా చాలా ఆకర్షణీయమైన బతుకమ్మలను వివిధ అంశాల మీద ఏర్పాటు చేశారు. వివిధ ఆకర్షణనీయమైనా పాటలపై దాండియా చేశారు.తల్లిదండ్రుల సైతం చక్కటి కోలాటంతో వేడుకలకు వన్నె తెచ్చారు.విద్యుత్ కాంతుల నడుమ తెలంగాణ రాష్ట్ర పండుగను చాలా వైభవంగా నిర్వహించడం చాలా గొప్ప విషయమని తల్లిదండ్రులు కొనియాడారువేడుకలు లో భాగంగా విద్యార్థుల ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకాశంలో ఆశల హరివిల్లు, రమణి బిందాల, ఓరుగల్లు పిల్ల, కమ్మని నీ ప్రేమలేఖలే, జామురాత్రి, అందమైన ప్రేమ రాణి, మాటేరాని చిన్నదాని తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వివిధ అల్ఫోర్స్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు



## చట్ట ఉల్లంఘనలు బాధ్యత వహిస్తూ కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలి

**వామపక్షాల డిమాండ్**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జగిత్యాల అక్టోబర్, 01(ప్రభాత ఉదయం)**

చట్ట ఉల్లంఘనలు బాధ్యత వహిస్తూ కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలోని వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీలు భారత ఎన్నికల కమిషన్ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలు, ఓటర్ల నమోదు ప్రక్రియలో ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలను తీవ్రంగా ఖండిస్తూ సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా తొలగించిన 13 కోట్ల ఓటర్లను పునరుద్ధరించాలని, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను ఉపసంహరించాలని కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాజాగౌడ్‌కి వినతిపత్రం అందజేశారు.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, ఓటర్ల జాబితా నుండి చేసిన అన్ని తొలగింపులను పారదర్శకంగా, సరిచూసుకోదగిన విధంగా సమీక్షించాలని, అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించినట్లయితే, సరైన ప్రక్రియను అనుసరించి, వారికి వివరణ ఇచ్చుకునే అవకాశం కల్పించిన తర్వాత వారి పేర్లను తిరిగి చేర్చాలన్నారు. రాజ్యాంగం, చట్టం, భారత సుప్రీంకోర్టు ఆదేశాలకు కచ్చితంగా కట్టుబడి మాత్రమే ఎన్నికల కమిషన్ కూర్పు, పనితీరును పునర్వ్యవస్థీకరించాలని, ఈ అంశాలను అత్యంత తీవ్రంగా పరిగణించి, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, బాధ్యతాయుత వాతావరణం, ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎన్నిల కమిషన్‌ను కోరుతున్నామన్నారు. ఈ వినతిపత్రాన్ని భారత ఎన్నికల కమిషన్‌కు పంపి, మీ పరిధిలోని తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, కార్యవర్గ సభ్యులు ఎండీ ముఖ్రిం, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చింత భూమేశ్వర్, ప్రజా సంఘాల నాయకులు గుడిసెల విజయ్, గుండాలపు ధర్మయ్య తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రాందేవ్ రావు ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

**రక్తదానం సామాజిక బాధ్యత...మరొకరి ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ**

**విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్**

**కూకట్‌పల్లి, అక్టోబర్ 1 (ప్రభాత ఉదయం)**

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాందేవ్ రావు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్ పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఒక నిండు ప్రాణాన్ని కాపాడి, వారికి పునర్జన్మ ప్రసాదించినట్లవుతుందని పేర్కొన్నారు. రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందక ప్రాణాపాయ పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని, అలాంటి విపత్కర పరిస్థితుల్లో స్వచ్ఛంద రక్తదాతలు అందించే రక్తం ఎంతో విలువైనదని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ఆరోగ్యంగా ఉన్నవారు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించుకుని, మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని కోరారు. రక్తదానం అనేది కేవలం సామాజిక బాధ్యత మాత్రమే కాకుండా, మరొకరి ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని ఆయన అభిప్రాయపడ్డారు. యువత రక్తదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజంలో సేవాభావాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరంలో అఖిల్, లక్ష్మీ ప్రసాద్, రాధాకృష్ణ, సందీప్, రాకేష్, భరత్, అనిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీల్లో కొలనూరు విద్యార్థుల ప్రతిభ

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,పెద్దపల్లి,అక్టోబర్, 01(ప్రభాత ఉదయం)**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీల్లో తమ ప్రతిభను చాటారు. సుల్తానాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీల్లో విద్యార్థులు వివిధ క్రీడా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలు సాధించారు. దీంతో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా స్థాయి పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో రేండ్ల సౌమ్యశ్రీ డిస్కస్ త్రోలో బంగారు పతకం, జావెలిన్ త్రో లో రజిత పతకం,షాట్‌పుట్‌లో కాంస్య పతకం సాధించి ప్రతిభ కనబరిచింది. అదేవిధంగా అండర్-17 బాలుర విభాగంలో ఉప్పుల శ్రీవిష్ణు వాలీబాల్ లో రజత పతకం సాధించాడు.అండర్-17 బాలుర విభాగంలో గండికోట రామ్ చరణ్ జావెలిన్ త్రో లో రజిత పతకం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు, గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులకు క్రీడా శిక్షణ అందించి, వారి ప్రతిభను వెలికితీసిన వ్యాయామ ఉపాధ్యాయులు పీ సదయ్యను అభినందించారు.



## వేద సంస్కృతి పరిరక్షణలో బ్రాహ్మణుల పాత్ర కీలకం

**చతుర్వేద సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, అక్టోబర్ 1 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్తక సభ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ భవనంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు--10వ చతుర్వేద సదస్సులో భాగంగా బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వేద శాస్త్ర పండితులు, బ్రాహ్మణోత్తముల సమక్షంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని, వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, వేద సంప్రదాయాలను తరతరాలకు అందించడంలో బ్రాహ్మణ సమాజం విశిష్టమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. వేదాలు, శాస్త్రాలు, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షిస్తూ సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్న వేద పండితుల సేవలు ఎంతో గౌరవనీయమైనవని పేర్కొన్నారు. సమాజంలో నైతిక విలువలు, ఆధ్యాత్మిక చైతన్యం, సాంస్కృతిక వారసత్వం మరింత బలోపేతం కావాలంటే వేద సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వేదాలు కేవలం ఆధ్యాత్మిక జ్ఞానానికి మాత్రమే కాకుండా, మానవతా విలువలు, క్రమశిక్షణ, సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గతంలోనూ ఈ సమావేశాలకు తాము ఆతిథ్యం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు సొంత నిధులను సైతం అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం నిర్మించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చతుర్వేద సదస్సు వంటి కార్యక్రమాలు వేద సంప్రదాయాలను యువతకు చేరువ చేయడంతో పాటు, మన ప్రాచీన జ్ఞాన సంపదపై అవగాహనపెంపొందించేందుకు దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వాసుదేవరావు, రామచంద్రాపురం మండల కార్యదర్శి చంద్రశేఖర్ జోషి, సంగారెడ్డి జిల్లా సభ్యులు వామనభట్ల ప్రకాశ శర్మ తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ్యులు, వేద పండితులు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రతినిధులు, నిర్వాహకులు, భక్తులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొన్న పట్వారీ శశిధర్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 1 (ప్రభాత ఉదయం)**



శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అనారోగ్య కారణంగా చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి” వి. జగదీశ్వర్ గౌడ్ నల్లగండ్ల లోని వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించినవారికి నియోజకవర్గంలోని 25 మందికి రూ.14,95,000/- మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులకు ఆపద సమయంలో, బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ సహాయ నిధి సకాలంలో మద్దతు అందించడం ద్వారా కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా కాపాడుతుందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి, ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో “ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు” పట్వారీ శశిధర్, నాయకులు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి సత్తూర్ శిరీష, డివిజన్ నాయకులు, మహిళ నాయకులు, లేబర్ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, యువకులు, లబిదారులు, ప్రజలు, టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త

**మొదటి పేజీ తరువాయి...**

నియమించనున్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ పోస్టును మంజూరు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలను సమన్వయం చేసేందుకు నలుగురు గ్రూప్-1 అధికారులను నియమించేందుకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో డిజిటల్ మీడియా సంస్థలకు సంబంధించి ప్రత్యేక ప్రకటన విధానాన్ని తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) విధానానికి అనుగుణంగా రాష్ట్రానికి ప్రత్యేక డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్ పాలసీ రూపొందించనున్నారు. ఈ విధానం ద్వారా డిజిటల్ మీడియాకు ప్రభుత్వ ప్రకటనల జారీకి ప్రత్యేక మార్గదర్శకాలు ఏర్పడే అవకాశం ఉంది.

# సింగరేణిలో 6 నెలల్లో 25.66 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,గోదావరిఖని అక్టోబర్, 01(ప్రభాత ఉదయం)**



సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి సాధించడంలో వెనుకబడుతోంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ముగిసిన మొదటి ఆరు నెలల్లో కేవలం 25.66 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని భావిస్తున్న సింగరేణికి ఈసారి కూడా ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొదటి ఆరు నెలల్లో కేవలం 25.66 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగడంతో రానున్న ఆరు నెలల్లో 39.34 మిలియన్ టన్నుల భారీ బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన అవసరం ఏర్పడింది. మొదటి ఆరు నెలల్లో నెలకు సరాసరిగా కేవలం నాలుగు మిలియన్ టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి జరిగితే వచ్చే ఆరు నెలల్లో నెలకు సరాసరిగా 6.6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన పరిస్థితి నెలకొంది. సెప్టెంబర్ నెలలో 4126824 ట న్నుల లక్ష్యానికి గాను 4484890 టన్నులు (109%) సాధించి కొంత ఉరట కల్పించినప్పటికీ... రానున్న రోజుల్లో భారీ బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది మొదటి ఆరు నెలలతో పోలిస్తే ఈ ఏడాది ఆరు నెలల్లో 2.22 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి వెనుకబడి ఉండడం సింగరేణి ఆందోళన చెందడానికి కారణం అవుతుంది.ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు గడిచిన ఆరు నెలల్లో కొత్తగూడెంలో 526000 టన్నుల లక్ష్యాన్ని గాను 267655 టన్నులు( 51 శాతం ) ఎస్పీఎల్ లో 5816000 టన్నులకు గాను 7776992 టన్నులు (134%) ఇల్లందులో 1373000 తన్నులకు గాను 910136 టన్నులు (66%) మణుగూరులో 4468000 ట న్నులకు గాను 6175526 టన్నులు (138%) బెల్లంపల్లిలో 1400000 కు గాను 1553136 (111%) మందమర్రిలో 1171500 కు గాను 848496 (72%) శ్రీరాంపూర్ లో 2731500 కు గాను 1210046 (44%) రామగుండం-1 లో 1887400 గాను 1190797 (63%) రామగుండం-2లో 3926300 కు గాను 3985000 (101%) రామగుండం-3లో 1575000 కు గాను 1025719 (65%) అడ్రియాలలో 160300 కు గాను 40226 (31%) భూపాలపల్లిలో 1833200 కు గాను 672954 (37%) సాధ్యమైంది.మొత్తం సింగరేణిలో 26868200 టన్నులకు గాను 25665083 (96%) సాధించింది. గత ఏడాది మొదటి ఆరు నెలల్లో 27890914 టన్నులు సాధిస్తే ఈసారి 25665083 కి తగ్గి 2225831 టన్నులు వెనుకబడి ఉంది. వచ్చే ఆరు నెలల్లో ప్రతిరోజు రెండు లక్షల ఇరవై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తేనే నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధ్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిర్దేశిత లక్ష్యాలు సాధ్యం కాకుంటే లాభాలపై తీవ్ర ప్రభావం పడుతుందని దీని ద్వారా సింగరేణి ఇబ్బందులు ఎదుర్కొంటుందని భావిస్తున్నారు.

# పేద కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక భరోసా

### మిడ్జిల్‌లో 35 కల్యాణలక్ష్మి, 17 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### ప్రభుత్వ సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి: మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి

**మిడ్జిల్: అక్టోబర్ 1 (ప్రభాత ఉదయం)**



పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని మిడ్జిల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి అన్నారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 35 కల్యాణలక్ష్మి చెక్కులు, 17 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వివాహ సమయంలో పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కల్యాణలక్ష్మి పథకం తోడ్పడుతుందన్నారు. అదేవిధంగా అనారోగ్య సమస్యలతో వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో కీలకంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవాలని జ్యోతి సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పథకాల కోసం అర్హులైన వారు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాఘవేందర్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్ రాథోడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గౌస్, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్ మిలన్ సేవా కార్యక్రమం

### అంగన్వాడి టీచర్లను సన్మానించిన మహిళా మోర్చా నాయకురాళ్లు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 1(ప్రభాత ఉదయం)**

బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్ మిలన్ సేవా కార్యక్రమం లో భాగంగా అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఎర్రబోడ అంగన్వాడి సెంటర్ లో స్వప్న రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు ఆయమ్మల ఘనంగా సన్మానం చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సందర్భంగా ఆయన 25 సంవత్సరాల సుదీర్ఘ పాలనకు గుర్తుగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనిత రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్, మల్లేష్ చారి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రాజేంద్రనగర్, అక్టోబరు 1 (ప్రభాత ఉదయం)**



పి రత్నాకర్ రావు

ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ విభాగం రాజేంద్రనగర్ డివిజనల్ ఇంజనీర్ పి రత్నాకర్ రావు అన్నారు. శివరాంపల్లి లోని విద్యుత్ రాజేంద్రనగర్ డీఈ కార్యాలయంలో గురువారం ఆయన ఈ పథకం గురించి వివరించారు. ఈ నెల 2, 3, 4 తేదీలలో సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పై శివరాం పల్లి లోని విద్యుత్ డీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరం ద్వారా విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అందుకోసం విద్యుత్ ఇంటిగ్రేటెడ్ వినియోగదారుల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోలార్ విద్యుత్ పథకం కావాలనుకునే వారికి సూచనలు, సలహాలు బ్యాంకు సహకారం ఎలా పొందాలి అనే అంశాలపై సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.




స్వచ్ఛతా హి పక్వాడ లో పాల్గొన్న ఐ ఐ ఆర్ ఆర్ సిబ్బంది, శాస్త్రవేత్తలు

## రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం పరిసరాలలో స్వచ్ఛత హీ ఫక్వాడ కార్యక్రమాలు

**బుద్వేల్, అక్టోబరు 1 (ప్రభాత ఉదయం)**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. స్వచ్ఛతాహీ ఫక్వాడ కార్యక్రమంలో బాగంగా గురువారం ఐఐఆర్ఆర్ లో పనిచేస్తున్న సిబ్బంది, శాస్త్రవేత్తలు రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం పరిసరాలలో శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛత మీద ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిన్న బాబు నాయక్, రాజేంద్రనగర్ డిప్యూటీ తహసీల్దార్ నవత, శాస్త్రవేత్తలు డాక్టర్ దివ్య బాలకిషన్, డాక్టర్ సెంగుటువెల్, టెక్నికల్ ఆఫీసర్ జశ్వంత్ నాయుడు, బీజేపీ సీనియర్ నాయకులు వై.శ్రీధర్ లు పాల్గొన్నారు.






ఎం కోదండ రెడ్డి ని కలిసిన ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు

## ఉద్యాన అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారుల నియామకాలు చేపట్టాలి

**బుద్వేల్, అక్టోబరు 1 (ప్రభాత ఉదయం)**

ఉద్యాన అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారుల నియామకాలలో ఉద్యాన విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతు గురువారం ఆల్ ఇండియా అగ్రికల్చర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం కోదండరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నేడు రాజేంద్రనగర్‌లో ప్రభాత్ బేరీ

**బుద్వేల్, అక్టోబరు 1 (ప్రభాత ఉదయం)**



మహాత్మాగాంధీ జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు ప్రభాత్ భేరీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్ గంగాధర్ లు ఓ ప్రకటన లో తెలిపారు. ప్రభాత్ బేరీ లో మహాత్మా గాంధీ ని స్మరించుకుంటు పాటలు పాడుతు పుర వీధులలో పర్యటించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు. పెద్దలు పాల్గొంటారన్నారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో వాడ వాడలలో మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుం దన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## ఓబీసీ కులగణన సాధనకై మైలార్‌దేవపల్లిలో సన్నాహక సమావేశం

**బుద్వేల్, అక్టోబరు 1 (ప్రభాత ఉదయం) :**

జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4వ తేదీన జరగనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవుపల్లి లోని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ భారీ బహిరంగ సభకు నియోజకవర్గంలోని బీసీ ప్రజాప్రతినిధులు, వివిధ బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీసీ సంఘ ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఐ ఎల్ డబ్ల్యు ఎఫ్ నూతన కార్యవర్గం

## కార్మికులకు, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**బుద్వేల్, అక్టోబరు 1 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్ఫార్మల్ లేబరర్, వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ (ఐఎల్ డబ్ల్యు ఎఫ్) చైర్మన్ గా మీర్ ఇనాయత్ అలీ బాబ్రీ, అధ్యక్షులుగా సి అమర్ నియమితులైనారు. ఉపాధ్యక్షులుగా ఉస్కెమూరి విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్ భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ స్వామి, కోశాధికారిగా ఎస్ మహిపాల్, సంయుక్త కార్యదర్శిగా ని శివ, పబ్లిక్ సెక్కటరీలుగా టి నరేశ్, సీహెచ్ బాలాజీ, ఎస్ నజాతి పాల్, కె రవి తదితరులు నియమితులైనారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు, డ్రైవర్లు, లారీ కార్మికులకు కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన డ్రైవర్లకు రూ. 50లక్షల భీమా సౌకర్యం కల్పించాలన్నారు. డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య రక్షణ కార్డులు ఇవ్వాలన్నారు. డ్రైవర్లు సహజ మరణం పొందితే వారి కుటుంబ సభ్యులకు రూ.20లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు.

# పండ్లతోటలతో రైతులకు ఆదాయం పెంపు: వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి రాజారెడ్డి

### కొట్యాలలో వాణిజ్య, గృహ వినియోగ పండ్ల తోట నమూనా ప్రారంభం

**సిద్దిపేట జిల్లా, అక్టోబర్ 1(ప్రభాత ఉదయం)**

రైతులకు అదనపు ఆదాయం, కుటుంబాలకు పోషకాహార భద్రతతో పాటు సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కొట్యాల గ్రామంలో వాణిజ్య, గృహ వినియోగ పండ్ల తోట నమూనాను ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ అదనపు కలెక్టర్ మంద రవీందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ నమూనా తోటను కొండ లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ ఉప-కులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.మంద రవీందర్ రెడ్డికి చెందిన 9 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో 2 ఎకరాల్లో వివిధ రకాల పండ్ల తోటలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. మహీధర ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ విజ్ఞప్తి మేరకు ఉద్యాన విశ్వవిద్యాలయం నిపుణులు తోటకు శాస్త్రీయ లేఅవుట్‌ను రూపొందించి సాంకేతిక సహకారం అందించారు.రెండు ఎకరాల్లో విభిన్న పండ్ల తోటశాస్త్రీయ లేఅవుట్ ప్రకారం ఒక ఎకరంలో 14 రకాల మామిడి రకాలకు చెందిన 140 మొక్కలను, మరో ఎకరంలో 214 మిశ్రమ పండ్ల , ఉపయోగకరమైన మొక్కలను ఏర్పాటు చేస్తున్నారు. ఏడాది పొడవునా వివిధ రకాల పండ్లు అందుబాటులో ఉండేలా ఈ తోట నమూనాను రూపొందించారు.మామిడి తోటలో బంగినపల్లి, దశేరి, హిమాయత్, కేసర్, రాయల్ స్పెషల్, మల్లిక, చిన్నరసం, పెద్దరసం, జలాల్, పునాస, కొత్తపల్లి కొబ్బరి, పాండూరి, నీలం, అల్ఫాన్సో తదితర రకాలను నాటారు.మిశ్రమ పండ్ల తోటలో కొబ్బరి, సపోటా, జామ, నిమ్మ, మునగ, చింత, అరటి, పనస, నేరేడు, అంజీర్, యాపిల్ బేర్, కరివేపాకు, ఉసిరి, దానిమ్మ, స్టార్‌ఫ్రూట్, లిచ్చి తదితర మొక్కలను చేర్చారు. ప్యాకింగ్ అవసరాలకు ఉపయోగపడే అరటి ఆకుల కట్టలు కూడా అందుబాటులో ఉండేలా తోటను రూపొందించారు.



**ఒక ఎకరం తోట నమూనాల విస్తరణకు ప్రణాళిక**

మహీధర ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఇలాంటి ఒక ఎకరం పండ్ల తోట నమూనాలను మరింత మంది రైతులు, కుటుంబాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. స్థానికంగా, కాలానుగుణంగా మరియు దేశీయంగా లభించే వివిధ రకాల పండ్లను ఒకే తోటలో పెంచడం ద్వారా కుటుంబాలకు ఏడాది పొడవునా పండ్ల లభ్యతను పెంచడంతో పాటు రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పండ్లలో స్వయం సమృద్ధి, పోషకాహార భద్రత, రైతుల ఆదాయ వృద్ధి, జీవ వైవిధ్యం , సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడంలో ఇలాంటి నమూనా తోటలు కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఏ. భగవాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. జె. చీనా, పరిశోధనా విభాగం సంచాలకులు డా. డి. లక్ష్మీనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ , డైరెక్టర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డా. ఎన్. శ్రీనివాసన్, పి జి ఐ హెచ్ ఎస్ ఆఫీసర్ ఇన్‌ఛార్జ్ డా. డి. విజయ, అసోసియేట్ డీన్ డా. పి. ప్రశాంత్, బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు పంకజ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వైస్-సర్పంచ్, హరివర్ధన్ రెడ్డి, వి. దేవి రెడ్డి, ఎ. కమలాకర్ రెడ్డి, అనంత రెడ్డి, అల్లినగర్ సిబ్బంది, పీజీ కళాశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మహీధర ఎఫ్ పి ఓ డైరెక్టర్ రవీంధర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. రైతులకు శాస్త్రీయ సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తూ ఇలాంటి నమూనా తోటలను విస్తృతంగా ప్రోత్సహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# జూరాల జలాల మార్పు.. మృత్యువాత పడుతున్న చేపలతో భయాందోళన..!

### జూరాల నదీ జలాలపై ఆందోళన అవసరం లేదు: తాగునీరు సురక్షితం: జూరాల ఇరిగేషన్ డీఇఇ నాగేశ్వర రావు







**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1(ప్రభాత ఉదయం)**

గత వారం రోజుల నుంచి జూరాల ప్రాజెక్టులో నీరు పాచి రంగు మారడం కలకలం రేపుతోంది. నీరు రంగు మారడమే కాక, నదిలో చేపలు మృత్యువాత పడుతున్నాయంటూ...మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో జూరాల డ్యాం వద్ద చేపల గిరాకీలు క్రమేణ తగ్గుతున్నాయని వ్యాపారులు వాపోతున్నారు. ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక కృష్ణానదికి ఆశించిన వరద ప్రవాహం లేకపోవడంతో త్రాగు నీటి అవసరాల మేర జూరాల ప్రాజెక్టులో తగినంత నీటి నిల్వలు ఉన్నాయి. వరద ప్రవాహం లేకపోవడంతో జూరాలలో నీరు నిల్వ ఉండటంతో క్రమేణ రంగు మారిందని ఇరిగేషన్ అధికారులు అభిప్రాయపడుతున్నారు. అయితే గత వారం రోజుల నుంచి ప్రాజెక్ట్ లో నీరు ఆకుపచ్చ రంగులోకి మారడమే కాకుండా, అందులోని చేపలు మృత్యువాత పడటంతో ప్రజలు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రాజెక్టులో నీరు ఎప్పుడు రంగు మారలేదని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల జూరాల ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ప్రాజెక్ట్కు లోకి చేరిన వరద నీరు ఎక్కడైన కలుషితమై జూరాల ప్రాజెక్టుకు వస్తోందా లేక ఇతర కారణాల వల్ల నీరు కలుషితమైందా అనే విషయాన్ని అధికారులు తేల్చాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా జూరాల ప్రాజెక్ట్ నుంచి మిషన్ భగీరథ ద్వారా జోగులాంబ గద్వాల జిల్లాతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పలు గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతోంది. మిషన్ భగీరథకు ద్వార అందించే త్రాగు నీరులో ఎలాంటి రంగు కనిపించడంలేదని అధికారులు వెల్లడించారు, కృష్ణానది నీటిని ఫిల్టర్ చేసి సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, ప్రజలు మాత్రం ఆందోళనలోనే ఉన్నారు.జూరాల నదీ జలాలపై ఆందోళన అవసరం లేదు: తాగునీరు సురక్షితం: జూరాల ఇరిగేషన్ డీఇఇ నాగేశ్వర రావుజూరాల ప్రాజెక్ట్ జలాల్లో పైన పచ్చటి పొర (గ్రీనిష్ లేయర్) ఏర్పడినప్పటికీ, ప్రాజెక్ట్ దిగువన లభించే తాగునీరు సంపూర్ణంగా సురక్షితమని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జూరాల ప్రాజెక్టు ఇరిగేషన్ డీఇఇ నాగేశ్వర రావు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాదారణంగా వరదల సమయంలో నారాయణపూర్ డ్యాం నుంచి దిగువన కృష్ణానదీలోకి నీటిని విడుదల చేయడంతో నదిలో నిరంతరం నీరు ప్రవహిస్తోంది. అయితే ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక నదిలో నీరు ప్రవహించకపోవడంతో పాటు నీళ్లు నిల్వ ఉండటంతో నీళ్ల రంగే అవకాశం ఉందని తెలిపారు.గడిచిన 20-25 రోజులుగా నారాయణపూర్ నుంచి ఇన్-ఫ్లోస్ లేకపోవడం, నీరు ఒకే చోట నిల్వ (స్టాగ్నెట్) కావడం వల్ల పైన స్వల్పంగా పచ్చటి పొర ఏర్పడిందన్నారు. వర్షాల వల్ల పొలాలు, చెరువుల నుంచి వచ్చిన నీరు చేరడం, ఎల్ నినో ప్రభావంతో ఏప్రిల్, మే నెలలను తలపించేలా ఎండలు తీవ్రంగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. డ్యామ్ గేట్లు తెరిచినప్పుడు పైన ఉన్న పొర ఆటోమేటిక్గా కొట్టుకుపోతుందని తెలిపారు. ప్రాజెక్ట్లో ఇండస్ట్రీస్ వ్యర్థాలు కలుస్తున్నాయనడానికి ఎలాంటి ఆధారాలు లేవని, అయినప్పటికీ నదీ ప్రవాహ ప్రాంతాల్లో పునఃపరిశీలన జరిపి, అవసరమైన నివేదికలను ఉన్నతాధికారులకు అందిస్తామని హామీ ఇచ్చారు.డ్రింకింగ్ వాటర్ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ అధికారులతో సంప్రదించి, ప్రతిరోజూ నీటి నమూనాలను పరీక్షించడం జరుగుతోందని తెలిపారు. తాగునీటిని రిజర్వాయర్ అడుగు భాగం నుంచి సేకరిస్తున్నందున, దిగువకు సరఫరా అయ్యే నీరు స్వచ్ఛంగానే ఉందని స్పష్టం చేశారు.




# పాలమూరు యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు విడుదల

### బీటెక్ 2వ సెమిస్టర్‌లో 68.68 శాతం ఉత్తీర్ణత

### ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ 8వ సెమిస్టర్‌లో 57.17 శాతం నమోదు

**మహబూబ్ నగర్ అక్టోబర్ 1, (ప్రభాత ఉదయం)**

పాలమూరు యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన బీటెక్ 2వ సెమిస్టర్, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ 8వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను యూనివర్సిటీ వీసీ ఆచార్య శ్రీనివాస్ గురువారం విడుదల చేశారు. యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఫలితాలను అధికారికంగా ప్రకటించారు.బీటెక్ 2వ సెమిస్టర్ పరీక్షల్లో 68.68 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. అలాగే ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ 8వ సెమిస్టర్ పరీక్షల్లో 57.17 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో పరిశీలించుకోవచ్చని వీసీ ఆచార్య శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల్లో సాధించిన ఫలితాలను విశ్లేషించుకుని, భవిష్యత్‌లో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్యలో విద్యార్థుల ప్రతిభను పెంపొందించేందుకు యూనివర్సిటీ తరపున అవసరమైన విద్యా సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, ఫలితాల ప్రకటన ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసిన పరీక్షల విభాగం అధికారులను ఆయన అభినందించారు.ఫలితాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎక్కడి నుంచైనా ఫలితాలను తెలుసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను పరిశీలించుకోవడంతో పాటు, తదుపరి విద్యా ప్రణాళికపై దృష్టి సారించాలని సూచించారు.కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబు, పరీక్షల విభాగం అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఫలితాల విడుదలతో విద్యార్థులు తమ విద్యా ప్రగతిని తెలుసుకునే అవకాశం లభించింది




# అంతర్జాతీయ అబాకస్ పోటీలో చాణక్య అకాడమీ విద్యార్థుల ఘన విజయం

### విద్యార్థులు కనబరిచిన అద్భుత ప్రతిభ గర్వకారణం

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, అక్టోబర్ 1 (ప్రభాత ఉదయం)**

అంతర్జాతీయ అబాకస్ పోటీలో చాణక్య అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించడం ఎంతో గర్వకారణమని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు.కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అంతర్జాతీయ అబాకస్ పోటీలో విజయం సాధించిన చాణక్య అకాడమీ విద్యార్థులను బండి రమేష్ ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కేవలం 8 నిమిషాల్లో 200 గణిత సమస్యలను వేగంగా, ఖచ్చితంగా పూర్తి చేసి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం విద్యార్థుల ఏకాగ్రత, పట్టుదల, ప్రతిభకు నిదర్శనమని అన్నారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని, విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ట్రైనర్ల కృషి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ పోటీలో టి. లాలిన్, హరివంశ్ ప్రథమ బహుమతి, ఏ. శ్రీయాన్ష్, కే. జేష్విక ఐరా ద్వితీయ బహుమతులు సాధించారు. ట్రైనర్ చంద్రిక ఐనాపూడి మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ ఘన విజయాన్ని సాధించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం కూకట్‌పల్లి ప్రాంతానికి గర్వకారణమని, భవిష్యత్తులో కూడా వారు మరిన్ని విజయాలు సాధించి దేశానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని బండి రమేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె శివ, శ్రీనివాస్, వాజిద్ పాషా, పులి శివకుమార్ గౌడ్, రామారావు, పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.




# రక్తదానం మరొకరి జీవితానికి ప్రాణదానం

### జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్

**కూకట్ పల్లి, అక్టోబర్ 1 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం లో కూకట్ పల్లి లో రామ్ దేవ్ రావు హాస్పిటల్ సీఈఓ యోబు ఆహ్వానం మేరకు గురువారం వీకేఆర్ ట్రస్ట్ బ్లడ్ క్యాంపు కార్యాలయంలో జనసేన తెలంగాణ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, స్వయంగా పాల్గొని రక్తదానం చేసిన యువకులను, జనసైనికులను అభినందించారు.ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ సమాజంలో అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి ఈ రక్తదాన శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, గోపి కృష్ణ, వీర మహిళ శిరీష, హాస్పిటల్ మేనేజర్ కల్పన, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### పరిసరాల పరిశుభ్రత

# ప్రతి ఒక్కరి బాధ్యత

### పరిశుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ..తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలి

### డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**కూకట్ పల్లి, అక్టోబర్ 1 (ప్రభాత ఉదయం)**

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్‌నగర్ కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచే లక్ష్యంతో గురువారం ఉదయం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొని పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ శంకర్, నిరంజన్ తదితరులు పాల్గొని కాలనీలో పరిశుభ్రత పనులను పర్యవేక్షించారు. పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడటంతో పాటు, కాలనీలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి వెలువడే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో పడవేయకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ, కాలనీ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. కాలనీలో ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తను తడి, పొడిగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు నాగేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి బాబు, కోశాధికారి నరేష్ కుమార్, రత్నారావు, మధు, వెంకటేష్ యాదవ్, డేవిడ్, వెంకటేష్, శ్రీనివాస్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాలనీని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# నా గ్రామ రహదారే రాజకీయాల్లోకి రావడానికి స్ఫూర్తి జర్పుల భాస్కర్ నాయక్

### శవ రాజకీయాలు నాకు రావు.. సేవా రాజకీయాలే తెలుసు

### లక్ష మందికి అండగా నిలవడమే లక్ష్యం.. పేదలకు విద్య, వైద్యం నా తొలి ప్రాధాన్యత

### జడ్చర్లను ప్రమాద రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ధ్యేయం: జర్పుల భాస్కర్ నాయక్

**జడ్చర్ల అక్టోబర్ 1, (ప్రభాత ఉదయం)**

ఒక గ్రామ రహదారి సమస్య.. ఒక ప్రజా సమస్యపై కలిగిన ఆలోచన.. అదే తన రాజకీయ ప్రయాణానికి స్ఫూర్తిగా మారిందని జర్పుల భాస్కర్ నాయక్ తెలిపారు. రాజకీయాలు అంటే పదవులు, అధికారం మాత్రమే కాదని.. ప్రజల కష్టాల్లో భాగస్వామిగా నిలిచి, వారికి అండగా ఉండటమే నిజమైన ప్రజా సేవ అని ఆయన పేర్కొన్నారు. గురువారం 'మహా న్యూస్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రాజకీయాల్లోకి రావడానికి గల కారణాలు, తన సేవా కార్యక్రమాలు, భవిష్యత్ లక్ష్యాలను ఆయన వివరించారు.

**రహదారి సమస్య నుంచి రాజకీయ ఆలోచన వరకు..**

తన గ్రామంలో రహదారి సమస్యను ఎదుర్కొన్న సందర్భాలు తనను తీవ్రంగా ఆలోచింపజేశాయని భాస్కర్ నాయక్ తెలిపారు. ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న సమస్యలను చూస్తూ వాటికి శాశ్వత పరిష్కారం చూపించాలంటే వ్యవస్థలో భాగస్వామి కావాల్సిన అవసరం ఉందనే ఆలోచన కలిగిందన్నారు. ఒక రహదారి సమస్య తనలో మొదలైన ఆలోచనను క్రమంగా ప్రజా సేవ దిశగా మలిచిందని చెప్పారు.



**'శవ రాజకీయాలు కాదు.. సేవా రాజకీయాలే'**

"శవ రాజకీయాలు చేయడం నాకు రాదు.. సేవా రాజకీయాలు మాత్రమే వచ్చు" అంటూ భాస్కర్ నాయక్ తన రాజకీయ విధానాన్ని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం కాకుండా.. వాటి పరిష్కారానికి చొరవ చూపడమే తన ఉద్దేశమన్నారు. పేదల కష్టాలను రాజకీయ అంశాలుగా మాత్రమే చూడకుండా, మానవతా దృక్పథంతో స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**లక్ష మందికి అండగా..**

తన జీవితంలో సుమారు లక్ష మందికి సహాయం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు భాస్కర్ నాయక్ తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, విద్యార్థులు, వైద్య అవసరాలు ఉన్నవారు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి తన వంతు సహాయం అందించడమే లక్ష్యమన్నారు. ఇప్పటికే చేపట్టిన సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలనే ఆలోచన ఉందని చెప్పారు.

**పేదలకు విద్య.. వైద్యం తొలి ప్రాధాన్యత**

జడ్చర్ల నియోజకవర్గంలోని పేద ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే తన మొదటి ప్రాధాన్యతగా భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువు ఆగిపోకూడదని, వైద్య ఖర్చులు భరించలేక ఏ పేద కుటుంబం ఇబ్బంది పడకూడదన్నదే తన ఆలోచనగా వివరించారు. ఈ రెండు రంగాల్లో అవసరమైన వారికి తన వంతు సహకారం అందించేందుకు కృషి చేస్తానన్నారు.

**ప్రమాద రహిత జడ్చర్లే లక్ష్యం**

జడ్చర్ల నియోజకవర్గాన్ని ప్రమాద రహిత నియోజకవర్గంగా మార్చడమే తన మరో ప్రధాన లక్ష్యమని భాస్కర్ నాయక్ తెలిపారు. రహదారుల పరిస్థితి, ప్రమాదకర మలుపులు, అవసరమైన చోట్ల భద్రతా చర్యలు, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రహదారి ప్రమాదం ఒక వ్యక్తి ప్రాణాన్ని మాత్రమే కాకుండా మొత్తం కుటుంబ భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు.

**సేవే రాజకీయాలకు పునాది**

రాజకీయాల్లోకి వచ్చినా.. ప్రజలకు దూరంగా ఉండే రాజకీయాలు తనకు అవసరం లేదని భాస్కర్ నాయక్ అన్నారు. గ్రామాల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన చోట తక్షణం స్పందించడం, సమస్యలకు పరిష్కారం చూపేందుకు సంబంధిత వ్యవస్థలతో కలిసి పనిచేయడమే తన విధానమని తెలిపారు.

ప్రజల నుంచి వచ్చిన స్ఫూర్తితోనే తన రాజకీయ ప్రయాణం ప్రారంభమైందని, భవిష్యత్తులోనూ ప్రజల మధ్యే ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. "రాజకీయాల్లోకి రావడం నా కోసం కాదు.. ప్రజల కోసం. నా గ్రామ రహదారి నాకు స్ఫూర్తినిచ్చింది. ఇక జడ్చర్ల నియోజకవర్గ ప్రజల సమస్యలే నా దిశను నిర్ణయిస్తాయి" అని భాస్కర్ నాయక్ పేర్కొన్నారు.

# "తరంగజ్యోతి లెర్నింగ్ సెంటర్‌కు ఐసిఐసిఐ బ్యాంక్ 25 కంప్యూటర్ల విరాళం

### సి ఎస్ ఆర్ లో భాగంగా కంప్యూటర్ల అందజేత

### కంప్యూటర్ కేంద్రం ప్రారంభించిన అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్

**హైదరాబాద్, అక్టోబర్ 1(ప్రభాత ఉదయం)**



ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలోని అమెనిటీస్ బ్లాక్‌లో నిర్వహిస్తున్న "తరంగజ్యోతి లెర్నింగ్ సెంటర్"లిలికు ఐసిఐసిఐ బ్యాంక్ సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా 25 కంప్యూటర్లను అందజేసింది. ఐసిఐసిఐ బ్యాంక్ నేషనల్ హెడ్ రజనీష్ ఖన్నా, స్టేట్ హెడ్ కె వి రంగాచారి ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం ఈ కంప్యూటర్లను అకాడమీకి అందజేసింది. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐ పి ఎస్ మాట్లాడుతూ, అకాడమీ సిబ్బంది పిల్లలలో నైపుణ్యాభివృద్ధి, వివిధ సబ్జెక్టుల్లో మెరుగైన పరిజ్ఞానం పెంపొందించేందుకు తరంగజ్యోతి లెర్నింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ శిక్షణకు అవసరమైన 25 కంప్యూటర్లను ఐసిఐసిఐ బ్యాంక్ సి ఎస్ ఆర్ ద్వారా అందించడం అభినందనీయమని అన్నారు. ప్రజాసేవలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఒక ప్రైవేట్ బ్యాంక్ ఇంత పెద్ద ఎత్తున సి ఎస్ ఆర్ సహకారం అందించడం ప్రశంసనీయమని డైరెక్టర్ పేర్కొన్నారు. తరంగజ్యోతి లెర్నింగ్ సెంటర్ ద్వారా సంవత్సరానికి సుమారు 3,000 మంది వరకు ఇంగ్లిష్, మ్యాథ్స్, కంప్యూటర్ శిక్షణతో పాటు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, యోగా తదితర అంశాల్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు.

**పోలీసు సిబ్బంది పిల్లలకు 'చిన్నారి' క్రెచ్ సేవలు**

అకాడమీలో పనిచేసే సిబ్బందికి డ్యూటీ సమయంలో వారి చిన్నారులను సురక్షితంగా ఉంచేందుకు 'చిన్నారి' క్రెచ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఉద్యోగులు తమ విధులకు హాజరయ్యే సమయంలో పిల్లలను క్రెచ్‌లో వదిలి విధులకు వెళ్లేందుకు ఈ సంక్షేమ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు.::

**పోలీస్ అకాడమీతో కలిసి పనిచేయడం గర్వంగా ఉంది: రజనీష్ ఖన్నా**

ఐసిఐసిఐ బ్యాంక్ నేషనల్ హెడ్ రాకేష్ ఖన్నా మాట్లాడుతూ, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ప్రజల భద్రత, సంక్షేమం కోసం నిరంతరం సేవలందిస్తున్నాయని అన్నారు. సైబర్ క్రైమ్ ప్రివెన్షన్‌పై ఐసిఐసిఐ బ్యాంక్ తరపున శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలాగే వృద్ధాల నిర్వహణ వంటి రంగాల్లోనూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. తెలంగాణ పోలీస్ అకాడమీ వంటి ప్రతిష్టాత్మక సంస్థకు సి ఎస్ ఆర్ ద్వారా సేవ చేసే అవకాశం లభించడం తమకు గర్వకారణమని రజనీష్ ఖన్నా అన్నారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ , ఐసిఐసిఐ బ్యాంక్ ప్రతినిధులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు మురళీధర్ , ఎన్. వెంకటేశ్వర్లు, కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, వేముల శ్రీనివాసరావు, నరహరి, డీఎస్పీ లు పి.జి. రెడ్డి, సతీష్, ఆదూరి శ్రీనివాసరావు, సందీప్ రెడ్డి, సోమనారాయణ సింగ్, ఐ సి ఐ సి ఐ బ్యాంక్ ప్రతినిధులు, తరంగజ్యోతి కోర్స్ కోఆర్డినేటర్ ఆర్ ఐ కృష్ణ, చిన్నారి ఇన్‌చార్జి ఆర్ ఐ మహేష్, క్వార్టర్ మాస్టర్ శ్రీనివాస్, ఇతర ఫ్యాకల్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాకీ, ఖద్దరు నీడలో 'దళారీ' రాజ్యం

### గడ్డపోతారంలో అసైన్డ్ భూముల దందాపై నిద్ర నటిస్తున్న యంత్రాంగం!

### కోట్ల విలువైన భూములను లక్షలకు దోచుకున్నారు!! అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారు??





**పటాన్ చెరు, అక్టోబర్ 1( ప్రభాత ఉదయం)**

బడుగు, బలహీన వర్గాల జీవనోపాధి కోసం కేటాయించిన అసైన్డ్ భూములు నేడు బడా దళారులకు కామధేనువుగా మారుతుంటే, ప్రజా ప్రయోజనాలను కాపాడాల్సిన అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తోంది. గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల పారిశ్రామిక ప్రాంతాల్లో జరుగుతున్న భూ బాగోతం కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు; వ్యవస్థల పూర్తి స్థాయి దిగజారుడుతనానికి ప్రత్యక్ష నిదర్శనం. కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను కారుచౌకగా కొల్లగొట్టి, పారిశ్రామికవేత్తలకు అప్పనంగా కట్టబెడుతున్న ఓ దళారీ ముఠా ముందు యావత్ అధికార యంత్రాంగం సాగిలపడటం వెనుక ఆంతర్యమేమిటన్న ప్రశ్నలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి.

**చట్టం కళ్లుగప్పి.. రైతుల పొట్టకొట్టిచ**

చట్టప్రకారం అసైన్డ్ భూముల క్రయవిక్రయాలు నేరం. పైగా భూసేకరణ జరిపితే పట్టాదారులతో సమానంగా పరిహారం అసైన్డ్ లబ్ధిదారుల ఖాతాల్లోకే నేరుగా జమ కావాలి. 30 ఎకరాలకు మించి సేకరిస్తే గ్రామసభల ఆమోదం తప్పనిసరి. కానీ క్షేత్రస్థాయిలో ఈ చట్టాలు, జీవోలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి

**భూములను భయపెట్టి లాక్కోవడం- ఎదురు ప్రశ్నిస్తే బెదిరించడంచ**

మీ భూములకు రికార్డులు లేవు, మీదని అనడానికి ఎలాంటి ఆధారాలు లేవు కాబట్టి ప్రభుత్వ పరిహారం నయాపైసా రాదు అంటూ రెవెన్యూ అధికారుల పేర్లతో బెదిరించి పేద రైతుల్లో తీవ్ర భయాందోళనలు సృష్టిస్తున్నారు. మరీ అవసరమైతే క్రింది స్థాయి రెవెన్యూ సిబ్బందిని "వాడుకొని" భయాందోళనలు సృష్టించి భూములను అతి తక్కువ రేటుకు కొనుగోలు చేయడం ఈ ప్రాంతంలో జరుగుతున్న భూ దందాలో ఓ భాగం.

**లక్షలు విదిల్చి.. కోట్లలో కొల్లగొట్టిచ**

బహిరంగ మార్కెట్లో ఎకరాకు రూ. 6 కోట్ల నుంచి రూ. 8 కోట్ల వరకు పలుకుతున్న భూములకు రైతులకు కేవలం రూ. 30 నుంచి రూ. 50 లక్షల చిల్లర విదిల్చి బాండ్ పేపర్లపై బలవంతపు సంతకాలు తీసుకుంటున్నారు.

అనంతరం దర్జాగా కంచెలు ఏర్పాటు చేసుకుని భూసేకరణ ప్రక్రియ పూర్తికాకముందే, రైతులకు న్యాయబద్ధమైన పరిహారం దక్కకముందే ఏకంగా ఎకరాల కొద్దీ భూమి చుట్టూ భారీ రేకుల కంచెలు వేసి ఆక్రమించుకుంటున్నా స్థానిక అధికారులు కనీసం అటువైపు తొంగిచూడకపోవడం వారి లాలూచీకి నిదర్శనం కాదా?

**వ్యవస్థలను శాసిస్తున్న 'సూత్రధారి' ఎవరు?చ**

ఒక్క వ్యక్తి కనుసన్నల్లో టీజీఐఐసీ, రెవెన్యూ విభాగాలు ఎలా నడుస్తున్నాయి? ప్రజాస్వామ్య వ్యవస్థలను తన జేబు సంస్థలుగా మార్చుకున్న ఆ దళారీకి అంతటి బరితెగింపు ఎక్కడిది? అనే సందేహాలు సమాధానాలు లేని ప్రశ్నలుగా మారాయి. ప్రభుత్వం మారిన ప్రతిసారీ పాలకుల పంచన చేరి, అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష నేతల పేర్లను వాడుకుంటూ అధికారులను తన గుప్పిట్లో పెట్టుకోవడం ఇతని ప్రధాన ఎత్తుగడ.

**ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి యంత్రాంగాన్ని అడ్డుపెట్టి**

టీజీ-ఐపాస్ వేలం ప్రక్రియలో నిజమైన పరిశ్రమల యజమానులు పాల్గొనకుండా బెదిరింపులకు దిగుతూ, తన వర్గానికే భూములు దక్కేలా చక్రం తిప్పుతున్నాడు సదరు వ్యక్తి. దీనివల్ల ఒక్క గుమ్మడిదల మండలంలోనే ప్రభుత్వ ఖజానాకు రూ. 300 కోట్ల నుంచి రూ. 400 కోట్ల మేర భారీ గండిపడిందనేది ఒక అంచనా.

ఇంత జరుగుతున్నా అధికారుల మౌనం వహించడం, అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న విధానం సర్వత్రా విస్మయానికి గురిచేస్తోంది. ఈ అక్రమాలపై వివరణ కోరే ప్రయత్నం చేయడానికి ప్రయత్నం చేస్తే సమాధానం చెప్పకుండా ముఖం చాటేస్తున్నారు ఉన్నతాధికారులు. దీంతో దళారీలకు వత్తాసు పలుకుతూ కమిషన్ల మత్తులో అధికారులు జోగుతున్నారనే విమర్శలు తీవ్రస్థాయిలో వినిపిన్నాయి.

**ఇది అభివృద్ధి కాదు.. పచ్చి దోపిడీ!**

పారిశ్రామిక ప్రగతి పేరుతో నిరుపేద రైతులను నిలువునా ముంచి, బడా బాబులకు వందల కోట్ల లాభాలు చేకూర్చే ఇలాంటి కుట్రలపై పాలకులు ఎందుకు మౌనం దాలుస్తున్నారు? సీఎంవో వరకు ఫిర్యాదులు వెళ్లినా స్థానిక యంత్రాంగంలో చలనం లేకపోవడం వెనుక ఉన్న బడా 'చేతులు' ఎవరివి?

రైతుల కడుపుకొట్టి వేసిన అక్రమ కంచెలను రెవెన్యూ విభాగం వెంటనే ఎందుకు కూల్చివేయడం లేదు? నిబంధనలకు పాతరవేసి ప్రభుత్వ ఆస్తిని దోచుకుంటున్న దళారులతో పాటు, వారికి లోపాయికారీగా సహకరిస్తున్న అధికారులపై విజిలెన్స్, క్రిమినల్ విచారణ జరపాలి. లేనిపక్షంలో ప్రభుత్వం చెబుతున్న 'ప్రజాపాలన' కేవలం దళారుల సంక్షేమానికే పరిమితమన్న అపవాదు మూటగట్టుకోక తప్పదనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

# మానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థులు



### స్నేహితుని కుటుంబానికి రూ. 36,000 ఆర్థిక సాయం

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1(ప్రభాత ఉదయం)**

ధరూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008--2009 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు తమ స్నేహబంధాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు. ధరూర్ గ్రామానికి చెందిన తమ క్లాస్‌మేట్ రాజేష్ రెండు నెలల క్రితం అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న స్నేహితులంతా రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో తామంతా అండగా ఉంటామని భరోసా ఇస్తూ, స్వచ్ఛందంగా సేకరించిన రూ. 36,000 ఆర్థిక సహాయాన్ని రాజేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ---"స్నేహం అనేది కేవలం బడి చదువులతోనే ముగిసిపోయేది కాదు. ఆపదలో ఉన్నప్పుడు ఒకరికొకరు తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి అర్థం" అని తెలిపారు. కష్టకాలంలో రాజేష్ కుటుంబానికి అండగా నిలిచి, ఆదర్శంగా మారిన 2008--2009 బ్యాచ్ పూర్వ విద్యార్థులను గ్రామస్థులు, పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ధరూర్ రవి, శ్రీనివాస్ మహారాజు, దాసు, బాషా, శివ, రంగప్ప, జాంపల్లి సవారన్న, దౌలన్న, శ్రీనివాసులు శ్రీను, గోవింద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు..

# శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

### గుజరాత్ హస్త కళా ఉత్సవ్‌లో లలిత ధనలక్ష్మి శిష్య బృందం కనువిందు

**శేరిలింగంపల్లి : అక్టోబర్ 1, (ప్రభాత ఉదయం)**

గుజరాత్ హస్త కళా ఉత్సవ్‌లో భాగంగా శిల్పారామంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన నృత్య ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. లలిత ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్స్‌కు చెందిన లలిత ధనలక్ష్మి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య రూపకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కూచిపూడి నృత్య సంప్రదాయంలోని సొబగులను ప్రతిబింబించేలా వినాయక కౌతం, గణపతి తాళం, బ్రహ్మాంజలి, ముద్దుగారే యశోద, జతిస్వరం తదితర నృత్య రూపకాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. లయబద్ధమైన అడుగులు, హావభావాలు, నృత్య విన్యాసాలతో కళాకారులు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా చిన్నారులు దీక్షిత, శిరిగ్న, భాగవతి, హర్ష, ఆశ్ర ప్రదర్శించిన పుష్పాంజలి నృత్య రూపకం కళా ప్రియులను ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల చక్కటి సమన్వయం, అభినయం, నృత్య కౌశలం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కూచిపూడి నృత్య శైలిని ప్రతిబింబించేలా సాగిన ఈ ప్రదర్శన ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగింది. శిల్పారామం వేదికపై కళాకారుల నృత్య ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. గుజరాత్ హస్త కళా ఉత్సవ్‌లో కూచిపూడి కళకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చేలా ఈ ప్రదర్శన సాగింది. అనంతరం శిల్పారామం అధికారులు చిన్నారులను. గురువులను జ్ఞాపికలతో సన్మానించారు



# గద్వాల మున్సిపాలిటీలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు టీ. రామాంజనేయులు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1(ప్రభాత ఉదయం)**

గత కొంతకాలంగా జరుగుతున్న గద్వాల మున్సిపాలిటిలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరిపించి, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు టీ. రామాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ని షాపుల అద్దెల వసూళ్లలో దాదాపు 35 లక్షల వరకు అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని, కానీ అధికారులు కేవలం 11 లక్షలు మాత్రమే చూపుతున్నారని అన్నారు. వాస్తవానికి జరిగిన మళ్లింపుపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. మున్సిపల్ కౌన్సిల్ అనుమతి లేకుండానే గత మార్చిలో పెద్ద ఎత్తున ఆస్తిపన్ను తగ్గించారని, సంబంధిత రికార్డులను వెంటనే తనిఖీ చేయాలని కోరారు. ఇన్‌చార్జ్ కమిషనర్ ఉన్న సమయంలో సరైన ఎఫ్ ఏ సి అధికారాలు లేకపోయినా ఒకే రోజులో 100 ఆస్తిపన్ను ఫైళ్లను ఆమోదించి 2 కోట్ల వరకు ముడుపులు స్వీకరించారని ఆరోపించారు. మున్సిపల్ పరిధిలో ఎల్ పి లేఅవుట్లలో 10 శాతం స్థలాల కేటాయింపు నిబంధనల ప్రకారం జరిగిందో లేదో తనిఖీ చేయాలన్నారు. నిధులను ఉద్యోగుల జీతభత్యాలకు వాడకుండా ప్రాధాన్యం లేని సివిల్ పనులకు ఉపయోగిస్తున్నారని, రూ.5 కోట్ల తీర్మానం ఉన్నప్పటికీ పనుల్లో కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన పోటీదారులను నిరాధార ఆరోపణలతో తొలగించి, సర్కారు ధరకే అధికార పార్టీ నాయకులకు మార్కెట్లను అప్పగించారని విమర్శించారు. షాపుల కిరాయిలు పెంచకుండా, కొత్తవారికి ఇవ్వకుండా బిల్ కలెక్టర్లు పాత కిరాయిలే వసూలు చేస్తూ మున్సిపాలిటీ ఆదాయాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి శ్రీను, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608